
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక



వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న టిఫెన్ మరియు మినిమీల్స్ హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కల్గిన వంట వారు కావలెను. కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.

Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 242 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 14 జూలై 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 241 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 14 july 2024 PAGES : 8 PRICE : 5/-

## బిగుస్తున్న ఉచ్చు!

బయట పడుతున్న వైసీపీ అరాచకాలు.. టెన్షన్‌లో నేతలు..
కేవలం అక్రమాలు, అవినీతి ఏదో ఒక శాఖకే పరిమితం కాలేదు
రాష్ట్రంలోని ప్రతి విభాగంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి.
ప్రతి ప్రభుత్వ విభాగంలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలపై ప్రస్తుత ప్రభుత్వం ఫోకస్



## ఉపఎన్నికల్లో బీజేపీకి షాక్




- 13 ఉపఎన్నికల్లో 10 చోట్ల ఇండియా కూటమి, రెండుచోట్ల ఎన్డీయే గెలుపు
- బీహార్‌లోని రూపౌలిలో స్వతంత్ర అభ్యర్థి విజయం
- తమిళనాడులో డీఎంకే, బెంగాల్‌లో తృణమూల్ అభ్యర్థుల గెలుపు
- మధ్యప్రదేశ్‌లో బీజేపీ విజయం




## జగన్ సామ్రాజ్యానికి రక్షణలా భావించారు

- ఉన్నతాధికారులను డమ్మీలుగా మార్చేసి ఎస్పైలకు నేరుగా సీఎంవో నుంచి ఆదేశాలు ఇచ్చేవారు: పీవీ రమేశ్
- గ్రామాలపై నిఘా కోసం వాలంటీర్లు, సచివాలయాలు ఏర్పాటు చేశారన్న పీవీ రమేశ్
- సీఎంవో నుంచి ఓ వ్యక్తి ఈ వ్యవస్థను నియంత్రించేవారని స్పష్టీకరణ

అమరావతి

గ్రామాలపై నిఘా ఉంచేందుకు ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేసి ఏపీలో వాలంటీర్లు, సచివాలయాలు ఏర్పాటు చేశారని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్ పేర్కొన్నారు. ఓ కార్యక్రమంలో పీవీ రమేశ్ మాట్లాడుతూ... పోలీసులు, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులను జగన్ సామ్రాజ్యానికి రక్షణ వ్యవస్థగా భావించారని ఆరోపించారు. ఉన్నతాధికారులను డమ్మీలుగా మార్చేసి... క్షేత్రస్థాయిలో ఉన్న ఎస్పైలకు సీఎంవో నుంచి నేరుగా ఆదేశాలు వెళ్లేవని అన్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ కోసం పనిచేసిన కార్యకర్తలను వాలంటీర్లుగా నియమించారని వెల్లడించారు. "కానిస్టేబుల్ నుంచి డీజీపీ - మిగతా3లో

# పేదరికం లేని సమాజం నా జీవిత లక్ష్యం



- వైఎస్సార్‌సీపీ ఓడింది.. ప్రజలు సంతోషంగా ఉన్నారు
- రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఇంకా మొదలుకాక ముందే ప్రజల్లో నమ్మకం మొదలైంది
- ధార్మిక, ఆధ్యాత్మిక సంస్థలతోనే ప్రజలకు స్వాంతన
- కొలనుకొండ గోకుల క్షేత్రంలో వెంకటేశ్వర ఆలయంలో అనంత శేష స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు
- పేదరికం లేని సమాజం నా జీవిత లక్ష్యం
- సంపద సృష్టి ద్వారా సంక్షేమం అందుతుంది... ప్రజల జీవితాలు మారుతాయి
- కూటమి గెలుపుతో ప్రజల్లో అంశాంతి పోయి... ప్రశాంతంగా, సంతోషంగా కనిపిస్తున్నారు
- రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఇంకా మొదలు పెట్టక ముందే ప్రజల్లో నమ్మకం మొదలైంది
- ధార్మిక, ఆధ్యాత్మిక సంస్థలతోనే ప్రజలకు స్వాంతన

కొలనుకొండ,

ధర్మాన్ని కాపాడటానికి విశ్వాసాన్ని కలిగించే ధార్మిక సంస్థలు ఉండటం అందరి అదృష్టమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రపంచాన్ని ముందుకు నడిపించేంది కేవలం నమ్మకమేనని, మనకు తెలియని ఏకైక శక్తి దేవుడేనని అన్నారు. తాడేపల్లి సమీపంలోని కొలనుకొండలో హరేకృష్ణ గోకుల క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అనంత శేషస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."ఏ కార్యక్రమాన్నైనా సజావుగా చేయగలుగుతామన్న నమ్మకాన్ని హరేకృష్ణ మూవ్ మెంట్ మనకు కలిగిస్తుంది. హరేకృష్ణ గోకుల్ కృష్ణ క్షేత్రాలు దేశంలో 20 ఉన్నాయి...ప్రపంచంలో 5 ఉన్నాయి. హరేకృష్ణ మూవ్ మెంట్ తో పోటీపడి ఇస్కాన్ కూడా కార్యక్రమాలు చేస్తోంది. మధుపండిత్ దాస అనుకున్నది సాధిస్తారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడతారు. సత్యగౌర చంద్రదాస్ కూడా ఐఐటీలో - మిగతా3లో

## ఉత్తర భారతదేశాన్ని వణికిస్తున్న వరుణుడు..



- మరీ ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో పరిస్థితి దారుణం
- ఇక తెలుగు రాష్ట్రాల్లోకి రుతుపవనాలు ప్రవేశించడంతో వర్షాల ప్రభావం
- గంతల్లోకి వరద నీరు చేరడంతో పలు ప్రాంతాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం
- ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోనూ వర్షం బీభత్సం

## ఇంట్లో ఇద్దరు పిల్లలకు అమ్మ ఒడి ఇస్తామని నాడు జగన్ చెప్పలేదా?




- ఆ ముక్క పట్టుకుని నేను రాష్ట్రమంతా తిరగలేదా?: షర్మిల
- మూడు పార్టీల మధ్య మాటల దాడికి కారణమవుతున్న తల్లికి వందనం
- కుటుంబ సభ్యులపై కోపంతో షర్మిల సీఎం చంద్రబాబుకు సపోర్ట్ చేస్తోందన్న అంబటి
- పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనిపిస్తుందంటూ షర్మిల ఫైర్
- చర్చకు రావాలంటూ వైసీపీ నేతలకు బహిరంగ సవాల్ విసిరిన ఏపీ పీసీసీ చీఫ్

అమరావతి

తల్లికి వందనం పథకం ఇప్పుడు మూడు పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలకు కారణమవుతోంది. వదిన (భారతి)పై కోపమో, అన్న (జగన్)పై కోపమో... కుటుంబ కారణాల వల్లో షర్మిల ఇప్పుడు చంద్రబాబును సపోర్ట్ చేసే కార్యక్రమం షురూ చేశారని వైసీపీ నేత అంబటి రాంబాబు వ్యాఖ్యానించడం తెలిసిందే. దీనిపై ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనిపిస్తుందనే సామెతలా వైసీపీ నేతల తీరు ఉందని విమర్శించారు. సాక్షి పత్రికలో తల్లికి వందనం - మిగతా3లో




## ముకేశ్ కుమార్ మీనాకు కీలక బాధ్యతల అప్పగింత

- ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ముకేశ్ కుమార్ మీనా నియామకం
- గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతల అప్పగింత
- ఏపీ సీఈవోగా వివేక్ యాదవ్ నియామకం

అమరావతి

ఐఏఎస్ అధికారి ముకేశ్ కుమార్ మీనాకు ఏపీ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ముకేశ్ కుమార్ మీనా నిన్న సాయంత్రం ఏపీ సీఈవో బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. ఆ స్థానంలో వివేక్ యాదవ్ - మిగతా3లో

# ఆ పథకంపై అప్పుడే అబద్ధపు ప్రచారాలు

- అమ్మకు వందనం పథకంపై వైసీపీ, నీలి మీడియా అబద్ధపు ప్రచారాలు చేస్తోంది
- ఇచ్చిన మాట తప్పే వ్యక్తి జగన్ రెడ్డి.. ఇచ్చిన మాటపై నిలబడే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- జగన్ ప్రభుత్వానికి వెయ్యి రూపాయలు పెంచేందుకు ఐదేళ్లు పట్టింది
- తల్లికి వందనం పథకానికి స్వస్తి పలుకుతున్నారంటూ వైసీపీ విమర్శలు
- తమ ప్రభుత్వం వచ్చి 30 రోజులే అయిందన్న నిమ్మల
- తల్లికి వందనంపై మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదు



అమరావతి

టీడీపీ కూటమి తీసుకువచ్చిన తల్లికి వందనం పథకంపై వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధిస్తుండడం తెలిసిందే. దీనిపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించారు. కూటమి ప్రభుత్వంపై బ్లూ మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. తల్లికి వందనం పథకానికి స్వస్తి పలికామంటూ అవాస్తవాలు రాస్తున్నారని అన్నారు. తాను ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యల వీడియోను వైసీపీ నేతలు ప్రెస్ మీట్లలో ప్లే చేస్తుండడం పట్ల నిమ్మల కౌంటర్ ఇచ్చారు. 2019 ఎన్నికల సమయంలో వైఎస్ భారతి కూడా అమ్మ ఒడిపై ఇదే రీతిలో ప్రచారం చేస్తున్న వీడియోను నిమ్మల తన ప్రెస్ మీట్ లో ప్లే చేశారు. అమ్మకు వందనం పథకంపై వైసీపీ, నీలి మీడియా అబద్ధపు ప్రచారాలు చేస్తోందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు - మిగతా3లో

# బిగుస్తున్న ఉచ్చు!

ఏపీలో వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలు, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో.. తాము ఎలాంటి అక్రమాలు చేసినా.. అవి సక్రమాలే అవుతాయనే ఆలోచనతో అప్పటి విపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, తప్పులపై ప్రశ్నించినా వైసీపీ నేతలు ఎదురుదాడికి దిగేవాళ్లన్న విషయం అందరికీ తెలిసిందే. తాము ఏం చేసినా చెల్లుతుందనే అహాన్ని ప్రదర్శిస్తున్నారనే విమర్శలు కొందరు నేతలు ఎదుర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పెద్దల అండదండలతో కొందరు అధికారులు సైతం నిబంధనలు పక్కనపెట్టి.. నాయకులకు భజనచేయడానికి ఎక్కువ సమయం కేటాయించారనే ఆరోపణలు వినిపించాయి. నిబంధనలు పాటించని అధికారులు తమ తప్పులకు తగిన శిక్ష అనుభవించాల్సి వస్తుందని అప్పట్లో టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో పాటు పార్టీ నేతలు హెచ్చరించినా ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. 2024లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ప్రజల విశ్వాసం కోల్పోవడంతో ఐదేళ్లకే వైసీపీ ప్రభుత్వం గద్దె దిగాల్సి వచ్చింది. మెజార్టీ సీట్లు దక్కించుకోవడంతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైసీపీ అరాకచకాలు, అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఏ ప్రభుత్వ శాఖను కదిలించినా గత ప్రభుత్వంలో అవినీతి, అక్రమాల చిట్టా బయటకు వస్తున్నాయట.

**పౌరసరఫరాల శాఖలో..**

తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో జనసేన ఎమ్మెల్యే నాదేండ్ల మనోహర్‌కు పౌరసరఫరాల శాఖను కేటాయించారు. ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఎక్కువగా రేషన్ దుకాణాలు, స్టాక్ పాయింట్లు తనిఖీ చేస్తున్నారు. ఆయన సోదాల్లో రేషన్ పంపిణీలో జరిగిన అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. లబ్ధిదారులకు కందిపప్పు, షుగర్ పరిమాణం తగ్గించి ఇచ్చినట్లు తనిఖీల్లో తేలింది. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతో క్షేత్రస్థాయిలో ఈ అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించారు. ముఖ్యంగా బియ్యం రీసైక్లింగ్‌కు సంబంధించి భారీ కుంభకోణం జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై కూడా ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది.

**మిగతా శాఖల్లో..**

కేవలం అక్రమాలు, అవినీతి ఏదో ఒక శాఖకే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని ప్రతి విభాగంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. అధికార దుర్వినియోగం జరిగినట్లు అనేక ఆరోపణలు గత ప్రభుత్వంపై వచ్చాయి. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖలో నిధుల మళ్లింపు, కాంట్రాక్టర్లకు చెల్లింపుల విషయంలోనూ అక్రమాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటన్నింటిపై విచారణ చేసి బాధితులను కఠినంగా శిక్షించాలని ఏపీ ప్రజలు కోరుకుంటున్నారు.

**శ్వేత పత్రాల విడుదలతో..**

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ కీలక విభాగాల్లో గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసంతో పాటు.. అవకతవకలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో శ్వేతపత్రాలను విడుదల చేస్తోంది. శ్వేతపత్రాల ద్వారా ప్రస్తుత పరిస్థితిని ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది. అదే సమయంలో గత ప్రభుత్వ పాలనలో చోటుచేసుకున్న తప్పులపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

**వైసీపీ నేతల్లో టెన్షన్..**

ప్రతి ప్రభుత్వ విభాగంలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలపై ప్రస్తుత ప్రభుత్వం ఫోకస్ చేయడంతో కొంతమంది అవినీతి నాయకులు, అధికారులు టెన్షన్ పడుతున్నారట. పైకి తమకు సంబంధం లేదని అంటున్నా.. లోలోపల మాత్రం ఎవరు ఎప్పుడు జైలుకు వెళ్లాల్సి వస్తుందోననే ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు మాత్రమే పూర్తైన నేపథ్యంలో మరో నాలుగైదు నెలల్లో ఈ ప్రభుత్వ విధానాలు, గత ప్రభుత్వ అక్రమాలపై ఎలాంటి చర్యలు తీసుకోబోతుందనేదానిపై క్లారిటీ రానుంది.

# పేదరికం లేని సమాజం నా జీవిత లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

చదివారు. హరేకృష్ణ మూవ్ మెంట్ లో ఐఐటీలో చదివిన వారు 50 మంది ఉన్నారు. ఇస్కాన్ లో కూడా ఐఐటీలో గ్రాడ్యుయేషన్ పొందిన వారున్నారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడటానికి జీవితాలు త్యాగాలు చేశారు. హరేకృష్ణ గోకుల క్షేత్రంలో వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రతిష్టాత్మక నిర్మాణం జరుగుతోంది. 216 అడుగల ఎత్తున్న ప్రధాన గోపురంతో వెంకటేశ్వరస్వామి, రాధాకృష్ణ దేవాలయం నిర్మిస్తున్నారు. ఇది ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుంది" అని సీఎం చంద్రబాబు అన్నారు.



వైఎస్సార్‌సీపీ ఓడిపోయి కూటమి గెలుపుతో ప్రజల్లో అంశాంతి పోయి...ప్రశాంతంగా, సంతోషంగా కనిపిస్తున్నారని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ధర్మాన్ని కాపాడటానికి విశ్వాసాన్ని కలిగించే ధార్మిక సంస్థలు ఉండటం అందరి అదృష్టం అన్నారు. తాడేపల్లి సమీపంలోని కొలనుకొండలో హరేకష్ణ గోకుల క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అనంత శేషస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."ఏ కార్యక్రమాన్నైనా సజావుగా చేయగలుగుతామన్న నమ్మకాన్ని హరేకష్ణ మూవ్ మెంట్ మనకు కలిగిస్తుంది. హరేకష్ణ గోకుల్ కష్ణ క్షేత్రాలు దేశంలో 20 ఉన్నాయి...ప్రపంచంలో 5 ఉన్నాయి. హరేకష్ణ మూవ్ మెంట్ తో పోటీపడి ఇస్కాన్ కూడా కార్యక్రమాలు చేస్తోంది. మధుపండిత్ దాస అనుకున్నది సాధిస్తారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడతారు. సత్యగౌర చంద్రదాస్ కూడా ఐఐటీలో చదివారు. హరేకష్ణ మూవ్ మెంట్ లో ఐఐటీలో చదివిన వారు 50 మంది ఉన్నారు. ఇస్కాన్ లో కూడా ఐఐటీలో గ్రాడ్యుయేషన్ పొందిన వారున్నారు. మన దేశ సంసతి, సాంప్రదాయాలు కాపాడటానికి జీవితాలు త్యాగాలు చేశారు. హరేకష్ణ గోకుల క్షేత్రంలో వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రతిష్టాత్మక నిర్మాణం జరుగుతోంది. 216 అడుగల ఎత్తున్న ప్రధాన గోపురంతో వెంకటేశ్వరస్వామి, రాధాకష్ణ దేవాలయం నిర్మిస్తున్నారు. ఇది ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుంది" అని సీఎం చంద్రబాబు అన్నారు. యూపీలో వంద ఎకరాల్లో 700 అడుగుల కష్ణుడు దేవాలయాన్ని ఏర్పాటు చేశారు. కొలనుకొండలో 6.5 ఎకరాల్లో ఇక్కడ దేవాలయాన్ని నిర్మిస్తున్నారు. నేను సాంకేతిక పరిజ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాను. 25 ఏళ్లకు ముచిదు ఐటీని ప్రమోట్ చేస్తే అన్ని దేశాలకు మన దేశానికి చెందిన వారు వెళ్లారు...వారిలో 30 వాతం మంది తెలుగు వారు ఉన్నారు. నేను ఎప్పుడూ వెంకటేశ్వర స్వామినే నమ్ముతాను. మా కుటుంబ ఆరాధ్య దైవం వెంకటేశ్వరస్వామి. ప్రతి రోజు రెండు నిమిషాలు దేవున్ని తలుచుకుంటా. 2003లో తిరుపతిలో 23 క్లేమోర్ మైన్స్ పేలినప్పుడు నాకు ప్రాణభిక్ష పెట్టింది వెంకటేశ్వరస్వామే. మరింత శక్తి, సామర్థ్యాన్ని ఇవ్వాలని, దేశంలో తెలుగువారు నెంబర్ వన్ జాతిగా ఉండేలా దీవించాలని కోరుకుంటా. పేదరికం లేని సమాజం మనందరి బాధ్యత కావాలి." అని సీఎం పిలపునిచ్చారు. "అక్షయపాత్ర యాజమాన్యాన్ని కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. మధుపండిత్ దాస్ నేతత్వంలో అక్షయపాత్రను విజయవంతంగా నడిపిస్తున్నారు. శ్రీకష్ణుడి ఆలయం ఉన్న 10 కి.మీ పరిధిలో ఎవరూ ఆకలితో ఉండకూడదన్న ఆలోచనతో లాలా ప్రభుపాద స్ఫూర్తితో అక్షయపాత్రను ప్రారంభించారు. 23 ఏళ్లలో 400 కోట్లమందికి భోజనం పెట్టారు. వివిధ రాష్ట్రాల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రంగా, నాణ్యతతో అందిస్తున్నారు. 22 లక్షల మందికి ప్రతి రోజూ అక్షయపాత్ర ద్వారా ఆహారం అందిస్తున్నారు. కష్ణాపుష్కరాల సమయంలో 3 లక్షల మందికి భోజనం అందించారు. అన్నా క్యాంటీన్ కు భోజన సరఫరా కూడా గతంలో అక్షయపాత్రకే అప్పగించాను. భోజన నాణ్యతలో ఒక్క చిన్న ఫిర్యాదు లేకుండా అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేశారు. 203 అన్న క్యాంటీన్లు నాడు నిర్వహించాం. కానీ గడిచిన ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసింది. త్వరలోనే అన్న క్యాంటీన్లు పున:ప్రారంభిస్తాం. ఎన్టీఆర్ తిరుపతిలో అన్నదానం ప్రారంభించారు. దాతలకు దేశంలో కొదవలేదు..నమ్మకం అనే వ్యవస్థ ఉండాలి. అక్షయపాత్ర ఆధునిక వసతులతో కిచెన్ ను నడిపిస్తోంది. ప్రజల నమ్మకం, భగవంతుడు ఆశీస్సులు హరేకష్ణ గోకులం వారికి తప్పకుండా ఉంటాయి. పెనుకొండలో లక్ష్మీనరసింహా స్వామి 108 అడుగుల విగ్రహాన్ని ఏకశిలా రూపంలో ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు..దానికి కూడా గత ప్రభుత్వం అడ్డుపడింది. మంచికి వచ్చే ఐదేళ్లు స్పీడ్ బ్రేకర్లు ఉండవు..మంచి చేసే వారికి సహకరిస్తాం. ప్రపంచంలో ఎక్కడా లేని కుటుంబ వ్యవస్థ మన దేశంలో ఉంది. కుటుంబ వ్యవస్థ మనకు అన్ని విధాలా అండగా, రక్షణగా ఉంటుంది. తరతరాలుగా వస్తున్న వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. హరేకష్ణ గోకులం, ఇస్కాన్ కు మా ప్రభుత్వం పూర్తిగా అండగా ఉండి, సహకరిస్తుంది." అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఇంట్లో ఇద్దరు పిల్లలకు అమ్మ ఒడి ఇస్తామని నాడు జగన్ చెప్పలేదా?

-మొదటిపేజీ తరువాయి

ఉత్తర్వులపై వచ్చిన వార్తకు చంద్రబాబు సమాధానం చెప్పాలని మేం అడిగితే... బాబుకు కాంగ్రెస్ తోక పార్టీ అని ముడిపెట్టడం మీ అవగాహనా రాహిత్యానికి నిదర్శనం అని షర్మిల ధ్వజమెత్తారు. "వైసీపీ నేతలకు కళ్లుండి, వినడానికి చెవులుండి, విజ్ఞత కలిగిన వాళ్లే అయితే... మేం చెప్పింది ఏమిటో ఒకటికి పది సార్లు వినాలి. తల్లికి వందనం జీవో.29లో క్లారిటీ లేదని, సాక్షి కథనంపై వివరణ ఇవ్వాలని మేం చంద్రబాబును కోరాం. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ పథకం వర్తింపజేయాలని మేం డిమాండ్ చేశాం. మరి, ఇది కూటమి ప్రభుత్వానికి కొమ్ముకాసినట్టు ఎలా అవుతుంది? మేం నిన్న ప్రెస్ మీట్ పెట్టి నిలదీశాం కాబట్టే... 24 గంటలు గడవకముందే ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇచ్చింది. రాష్ట్రంలోని తల్లుల పక్షాన మేం నిలబడితే కాంగ్రెస్ చంద్రబాబుకు తోకపార్టీ ఎలా అవుతుంది? వైసీపీ నేతలకు బహిరంగ సవాల్. 2019 ఎన్నికల కంటే ముందు జగన్ ఇంట్లో ఇద్దరు బిడ్డలకు ఇస్తామని చెప్పలేదా? ఆ ముక్క పట్టుకుని నేను రాష్ట్రమంతా ప్రచారం చేయలేదా? ఆ మాట మీరు నిలబెట్టుకున్నారా? లేక, నిలువునా మోసం చేశారా అంటే... అది ప్రజలు మీకిచ్చిన తీర్పే చెబుతోంది. ఆ రోజు నాతో ఊరూరా, ప్రతిచోట ప్రచారం చేయించడం నిజం కాదా? నేను వైసీపీ కోసం బై బై బాబు క్యాంపెయిన్ చేయడం ఎంత నిజమో, అమ్మ ఒడి కింద ఇద్దరు బిడ్డలకు రూ.15 వేలు చొప్పున ప్రతి తల్లికి ఇస్తాం అని ప్రచారం చేయడం కూడా అంతే నిజం. మరి ప్రతి బిడ్డకు రూ.15 వేలు ఇచ్చే ఉద్దేశం లేకపోతే నాతో ఎందుకలా ప్రచారం చేయించారు? మీరు కూడా ఎందుకు ప్రచారం చేశారు? సంపూర్ణ మద్య నిషేధం చేస్తామని, జలయజ్ఞం పూర్తిచేస్తామని, ప్రత్యేకహోదా సాధిస్తాం అని ఎందుకు ప్రచారం చేయించారు? మీరు కూడా అదే విధంగా ఎందుకు ప్రచారం చేశారు? దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా?" అంటూ షర్మిల వైసీపీ నేతలపై ధ్వజమెత్తారు.

# ఆ అధికారులపై మంత్రి డోలా ఆగ్రహం..



ప్రకాశం: పొదిలి ప్రాంతీయ వైద్యశాలను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, వైద్య సిబ్బంది తీరుపై ఆయన మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు ముగిసి నెల రోజులు గడిచినా ఆస్పత్రి ఆవరణలోని శిలాఫలకంపై ప్రభుత్వ రాజముద్ర ఏర్పాటు చేయకపోవడం, గత ముఖ్యమంత్రి జగన్, అప్పటి ఎమ్మెల్యే ఫొటోలు ప్రచురించడంపై మంత్రి డోలా ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామిభక్తి ఇంకా పోలేదా అంటూ సంబంధిత అధికారులపై మండిపడ్డారు. శిలాఫలకంపై వెంటనే ఫొటోలు తొలగించాలని పనులు చేయించిన ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ శిలాఫలకాలపై ఏపీ రాజముద్రతోపాటు ప్రొటోకాల్ ప్రకారం పేర్లు ముద్రించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆస్పత్రి రికార్డులను మంత్రి వీరాంజనేయస్వామి పరిశీలించారు. ఆస్పత్రి మొత్తం కలియ తిరిగి రోగులతో ఆప్యాయంగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. రాష్ట్రంలో డయేరియా, ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి మంత్రి సూచించారు. సీజనల్ వ్యాధులపై రోగులకు అవగాహన కల్పించాలని, వైద్యం కోసం వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆస్పత్రిలో ఎప్పటికప్పుడు మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్య సిబ్బందిని మంత్రి డోలా వీరాంజనేయస్వామి

## జగన్ సామ్రాజ్యానికి రక్షణలా భావించారు

-మొదటిపేజీ తరువాయి

వరకు... విలేజ్ అసిస్టెంట్ నుంచి చీఫ్ సెక్రటరీ వరకు... ఒక్కొక్కరి కులం ఏమిటి, మతం ఏమిటి, ప్రాంతం ఏమిటి, వాళ్ల రాజకీయ పలుకుబడి ఏమిటి అని వాళ్ల నేపథ్యం రాసుకున్నారు. ఒక నెలరోజుల్లో కిందా మీదా పడి అందరినీ మార్చేశారు. వీళ్లందరినీ నియంత్రించడానికి ఒక వ్యక్తిని ఏర్పాటు చేశారు. ఆ వ్యక్తి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి నేరుగా ఫోన్ చేసి ఎస్పైతో మాట్లాడతారు... మీరు సాయంత్రంలోగా చేస్తారా, లేదా? మీరేం చేశారో మాకు రిపోర్ట్ చేయండి అని ఆ ఎస్పైకి చెప్పేవారు. సాయంత్రంలోగా ఆ సబ్ ఇన్ స్పెక్టరే సీఎం ఆఫీసుకు ఫోన్ చేయాలి. మళ్లీ డీజీపీ గారికి ఏమీ తెలియదు. ఇది కాకుండా, వాలంటీర్ వ్యవస్థను కూడా తీసుకువచ్చారు. 2016 డిసెంబరు నుంచి ఐప్యాక్ వ్యవస్థలో పనిచేసి, 2019 ఎన్నికల్లో వైసీపీ కార్యకర్తలుగా బూత్ లెవల్ లో పనిచేసిన వారిని, 2019 ఆగస్టులో వాళ్లందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకున్నారు. వారికి గౌరవ వేతనంగా ఏటా రూ.2500 కోట్లను ప్రభుత్వం నుంచే జీతాలు చెల్లించేవారు. వార్డు, గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి మరో 1.50 లక్షల మంది ఉద్యోగులను నియమించుకున్నారు. ఒక్కో సచివాలయంలో 13 మంది ఉద్యోగులు ఉంటారు. గ్రామాల్లో ప్రజలు ఏం చేస్తున్నారో చూడడానికి, వారిని నియంత్రించడానికి వీళ్లను ఉపయోగించుకున్నారు" అని పీవీ రమేశ్ వివరించారు.

## ముకేశ్ కుమార్ మీనాకు కీలక బాధ్యతల అప్పగింత

-మొదటిపేజీ తరువాయి

నియమితులయ్యారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముకేశ్ కుమార్ మీనా అక్రమాలను అడ్డుకోవడంలో సమర్థంగా పనిచేశారన్న ప్రశంసలు అందుకున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఆయనను ఈ బాధ్యతల్లోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇక, ఆయన స్థానంలో కొత్త సీఈవోగా నియమితులైన వివేక్ యాదవ్ మొన్నటి వరకు సీఆర్డీయే కమిషనర్‌గా పనిచేశారు. రెండు రోజుల క్రితం యువజన సర్వీసులు, క్రీడలశాఖ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. అంతలోనే ఆయనను రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

## ఆ పథకంపై అప్పుడే అబద్ధపు ప్రచారాలు



-మొదటిపేజీ తరువాయి

ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు మంత్రి నిమ్మల తెలిపారు. ఇచ్చిన మాట తప్పే వ్యక్తి జగన్ రెడ్డి అని, ఇచ్చిన మాటపై నిలబడే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని నిమ్మల చెప్పుకొచ్చారు. ఆ పథకంపై ఇంకా విధివిధానాలు రూపొందించక ముందే "అమ్మకు వందనం మంగళం" అంటూ తమ పత్రికల్లో విష ప్రచారాలు చేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పకుండా నిలబెట్టుకుంటుందని, ప్రతి బిడ్డకూ దీన్ని అమలు చేసి తీరుతామని ఉద్ఘాటించారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 రోజులే అయిందని, పథకం అమలుకు విధివిధానాలపై ఆలోచిస్తున్నామని నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. తల్లికి వందనం పథకం ఓ పండుగలా నిర్వహిస్తామని, ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామని ఉద్ఘాటించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం తమది అని అన్నారు. తల్లులను కూడా మోసం చేసిన చరిత్ర వైసీపీది... తల్లికి వందనం పథకంపై మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదని నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు.

ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ అమ్మఒడి ఇస్తామని చెప్పి మోసం చేసింది వైసీపీ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. రూ.15 వేలు ఇస్తామని చెప్పి, అందులోనూ తగ్గించారని, అది కూడా 2020 నుంచి ఇచ్చారని ఆరోపించారు. ఐదేళ్ల పాలనలో ఒక ఏడాది అమ్మ ఒడి ఎగ్గొట్టారు అని తెలిపారు.

ఎన్నికల హామీ మేరకు పెంచిన వెయ్యి రూపాయల పింఛన్‌ను ఐదు రోజుల్లోనే ఇంటికి తెచ్చి ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని మంత్రి నిమ్మల చెప్పుకొచ్చారు. జగన్ ప్రభుత్వానికి వెయ్యి రూపాయలు పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో అమ్మఒడి పేరుతో అమ్మలను మోసం చేశారని, వారికి ఇవ్వాల్సిన నగదులో కోతలు పెట్టారని ధ్వజమెత్తారు. ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చే ఉచిత ఇసుకపై అసత్యాలు ప్రచారం చేస్తున్న వైసీపీ నేతల దాడిని ప్రజలే తిప్పికొట్టారని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంపై ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని, లేదంటే ఈసారి ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌కు పరిమితం కావడం ఖాయమని ఉద్ఘాటించారు.

ఎలాంటి కోతలు లేకుండానే 'తల్లికి వందనం' పథకం అమలు

వైసీపీలా కాకుండా ఎలాంటి కోతలు లేకుండా "తల్లికి వందనం" పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపిస్తుందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఆగస్టు 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 183 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ విద్యార్థికి రూ.15 వేలు తల్లికి వందనం పేరిట ఇచ్చే పథకానికి త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామన్నారు. ఓ పండుగ వాతావరణంలోనే తల్లికి వందనం కార్యక్రమం త్వరలో చేపడతామన్నారు. అబద్దాలకు, అసత్యాలకు రాష్ట్రంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో వైసీపీ పేటంట్ పొందిందని మంత్రి విమర్శించారు. 2019లో వచ్చిన మూడంకెల సీట్లు 2024లో డబల్ డిజిట్‌కు పడిపోయినా వైసీపీకి బుద్దిరాలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి నెలరోజులు కాకుండానే ఫించన్, ఇసుక, తల్లికి వందనం పథకాలపై విషప్రచారం మొదలుపెట్టిన వైసీపీకి ఈసారి సింగిల్ డిజిటే అని స్పష్టమవుతోందన్నారు. అమ్మఒడి ఇద్దరు పిల్లలు ఉన్నా ఇస్తామని హామీ ఇచ్చి మాటతప్పి మడమ తిప్పింది జగన్ కాదా? అని ప్రశ్నించారు. తాము ఇంకా తల్లికి వందనం విధి విధానాలు రూపొందించక ముందే అసత్యాలు మొదలుపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మఒడిని మోసం దగాతో కేవలం నాలుగు సార్లు మాత్రమే ఇచ్చి ప్రతీ ఏటా ఇస్తానన్న మొత్తం కూడా కుదించేశారన్నారు. అమ్మఒడి పథకానికి తూట్లు పొడిచిన వైసీపీ నేతలకు తల్లికి వందనం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## గంజాయిని త్వరలోనే అరికడతాం...

**తిరుపతి, జూలై 13:** నేరాలను అదుపు చేయడం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమల రావు అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... అనంతపురం, కర్నూలు రేంజ్ ఫీల్డ్ విజిట్ చేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో సవాళ్ళను ప్రతి సవాళ్ళను పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామన్నారు. పోలీసు డిపార్ట్మెంట్‌లో వాహనాలు పాతబడ్డాయని.. వాటిని అప్ గ్రేడ్ చేయడం జరుగుతుందన్నారు. కింది స్థాయి సిబ్బందికి వెల్ఫేర్ ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. పౌరులకు మెరుగైన సేవలందించి, పోలీసులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని అన్నారు. చట్టాన్ని గౌరవించాలని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. పోలీసులు పనితీరును పెంపొందించుకుని మెరుగు పరుచుకోవాలని సూచించారు. అమాయక గిరిజనులను వాడుకుని గంజాయి సాగు చేయిస్తున్నారని మండిపడ్డారు. దానిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరలోనే అరికడతామని స్పష్టం చేశారు. యాంటీ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో అరికడతామన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం గంజాయిపై ఎక్కువ ఫోకస్ పెట్టామని తెలిపారు. ప్రతి జిల్లాలో పోలీసులకు నేర పరిశోధనపై అవగాహన కల్పించామన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక


# ప్రకాశం



# త్రిశంకు స్వర్గంలో నివేశనా స్థలాలు, గృహాలు

- రియల్ ఎస్టేట్‌గా మారిన 'రెవెన్యూ'
- నివేశన స్థలాల మారు బేరంలో లేడీ వీఆర్ఓ
- నిరంతరాయంగా ఆక్రమణలు, అమ్మకాలు, కొనుగోళ్ళ పర్వం





**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, జులై 13)**

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు పెద్దఎత్తున నివేశనా స్థలాలు కేటాయించి సామాన్యుల సొంత ఇంటి కలను సాకారం చెయ్యాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నివేశనా స్థలాల పంపిణీ నీరుగారుతోంది. రెవెన్యూ శాఖ అవినీతి కారణంగా నిరుపేదలకు ప్రభుత్వం ఇంటి స్థలాల మంజూ రు చేసి చేపట్టిన కాలనీల నిర్మాణం కాసుల కేంద్రాలుగా మారాయి. చేనేతపురి, దత్తక్షేత్రం, జగనన్న కాలనీలలో రాజకీయ ప్రమేయంతో అనర్హులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేశారని ఆరంభం నుంచే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు తాజాగా రెవెన్యు అధికారుల ఆక్రమణలు, అమ్మకాలు, కొనుగోళ్ళ పర్వం జోరందుకోవడంతో ఫిర్యాదులు పర్వం కొనసాగుతోంది. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో చీరాల ఆర్డీఓ ను స్వయంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో జరిగిన విచారణలో అక్రమాల పర్వం బహిర్గతం కావడంతో ఉన్నతాధికారులు నివ్వెరపోయారు. అనర్హులకు నివేశనా స్థలాలు, గృహాలు మంజూరు చేయడం వల్లనే స్థానికంగా వారు నివాసం ఉండకపోవడంతో రెవెన్యూ అధికారులకు, రాజకీయ తాబేదార్లకు ఈ కాలనీలు కాసుల పంటగా మారాయని స్పష్టం అవుతోంది. ఇప్పటికైనా సమగ్రంగా దర్యాప్తు చేసి అనర్హులను గుర్తించి రద్దు చేసి అర్హులైన వారికి నివేశనా స్థలాల పంపిణీ చేయడం ద్వారా నిరుపేదలకు అండగా నిలవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**చేనేతపురి కాలనీ....** చేనేతపురి కాలనీలో లేఅవుట్ ప్రకారం ప్రభుత్వం 1371 నివేశనా స్థలాలు మంజూరు చేసింది. 1000కి పైగా చేనేత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో గృహల నిర్మాణం చేసింది. కానీ ప్రస్తుతం సుమారు 650 కుటుంబాలు మాత్రమే నివశిస్తున్నాయి. మిగిలిన నివేశనా స్థలాలలో ఇంటి నిర్మాణం అసంపూర్తిగాను, కొన్ని బేస్ మెంట్ దశలో నిలిచిపోయాయి. మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అనుచరుడు పలమర్తి చంద్రశేఖర్ కూడా నివేశనా స్థలం, గృహం పొందినప్పటికీ, స్థానిక వీఆర్ఓ అమూల్య సహకారంతో ఏడు ఇళ్లను కొనుగోలు చేసి అద్దె రూపంలో ఆదాయం పొందుతున్నాడు. పలమర్తి చంద్ర శేఖర్ వద్ద ఇప్పటికీ 6 గృహాలు తాకట్టులో ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. వీఆర్ఓ అమూల్య సహకారంతో బొడ్డు పుష్పలత అనే స్థానిక మహిళ 6 నివేశనా స్థలాలు కొనుగోలు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

**దత్తక్షేత్రం కాలనీ....** మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ "దత్తక్షేత్రం" కాలనీలో ఖాళీ స్థలాలను రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు దారాదత్తం చేశారు. వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయితీ దత్తక్షేత్రం కాలనీలో లేఅవుట్ ప్రకారం ఒకటిన్నర సెంటు ప్రకారం 202 మందికి ఇంటి స్థలం మంజూరు చేసి పొజిషన్ పంపిణీ చేయడంతోపాటు, గృహ నిర్మాణానికి ప్రభుత్వ ఋణం పొందే విధంగా సౌకర్యం కల్పించారు. ప్రస్తుతం సుమారు 100కు పైగా కుటుంబాలు దత్తక్షేత్రం కాలనీ నందు నివసిస్తున్నారు. కాలనీ అంతర్గత రోడ్ల నిర్మాణంలో భాగంగా పలు చోట్ల సామాజిక అవసరాల నిమిత్తం లేఅవుట్ లో ఖాళీ స్థలములు వదిలివేయడం జరిగింది. సదరు ఖాళి స్థలములలో కొంతభాగం రూడ్ సెట్ సంస్థ వారికి కేటాయించినప్పటికీ సదరు సంస్థ ప్రకాశం జిల్లా ఒంగోలుకు తరలి పోవడంతో, ఖాళీస్థలమును, ఇతర స్థలాలను గతంలో తహశీల్దార్‌గా యం.లింగమహేశ్వరరావు పనిచేసి పదవీకాల ముగుస్తున్న సమయంలో ఒక వివాదం కేంద్రంగా జరిగిన పంచాయితీలో భాగంగా, అప్పటి చల్లారెడ్డిపాలెం వీఆర్ఓకు తలెత్తిన ఘర్షణ విషయమై 12లక్షల రూపాయలు కూడా ముట్ట జెప్పి, తప్పుడు పద్ధతుల్లో ప్రవేట్ వ్యక్తికి మిగిలిన ఖాళీ భూములను దారాదత్తం చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పందిళ్ళపల్లికి అప్పటి చీరాల ఎమ్మెల్యే చీరాలలో నివాసం ఉంటున్న అతని అనుచరులకు ఇష్టం వచ్చినట్లు రెవెన్యూ అధికారులు ప్లాట్స్ కేటాయించిగా, వారు సదరు ప్లాట్స్‌ను చట్టవిరుద్ధంగా అమ్ముకుని మరలా ప్రభుత్వ ఇంటి స్థలం పొందడం జరిగిందని రెవెన్యూ అధికారులపై ఆరోపణలు వున్నాయి.

**జగనన్న కాలనీ....** గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా లక్షల సంఖ్యలో నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసిన సమయంలో చేనేతపురి కాలనీలో జగనన్న కాలనీ పేరుతో 303 మందికి నివేశనా స్థాలాలు మంజూరయ్యాయి. మండలంలోని దేశాయిపేట, వేటపాలెం, పందిళ్ళపల్లికి చెందిన వారికి ఇంటి స్థలాలు మంజూరు చేసి గృహాలు కూడా నిర్మాణం చేశారు. కానీ ప్రస్తుతం 20 కుటుంబాలు మించి ఇక్కడ నివాసం ఉండుట లేదు. అందుకు ప్రధాన కారణం లబ్దిదారులకు సొంత నివాసం ఉండటమే. ఈ కాలనీలో అమ్మకాలు కొనుగోళ్ళు జరుగుతున్నా అక్కడి పరిస్థితులు రీత్యా నివాసం ఉండేందుకు ఎవరూ ఇష్టపడుటలేదు.

**స్మశానం లేదు : స్థానికులు :** 2000 కుటుంబాలు నివాసయోగ్యమైన చేనేతపురి, దత్తక్షేత్రం, జగనన్న కాలనీలలో స్మశానానికి భూమి కేటాయించకపోవడం వలన ఇక్కడ నివసిస్తున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాయి. మరోమార్గం లేక మరణించిన వారిని రొంపేరు కరకట్టల వద్ద ఖననం చేస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు.

అయితే ఈ కాలనీలకు, రొంపేరు కరకట్టకు మధ్య కొత్తపాలెంకు చెందిన ఆమంచి కృష్ణమోహన్ అనుచరులు ఇంటిస్థలాలను సుమారు 2 ఎకరములు ఆక్రమించి వ్యవసాయం చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అయితే రిటైర్డ్ తహశీల్దార్ యం.లింగమహేశ్వరరావు పదవీవిరమణ సమయంలో చాకిరేవు పేరుతో చట్ట విరుద్ధంగా 40 సెంట్లు భూమి కేటాయించగా, సదరు భూమి పొందిన కల్లూరి నాగరాజు, రొంపేరు కరకట్టతోపాటు సొసైటీ భూమి కలిపి ఎకరం పైగా భూమి ఆక్రమించినట్లు స్థానికులు చెబుతున్నారు.

**వీఆర్ఓ ఆధ్వర్యంలో అమ్మకాలు, కొనుగోళ్ళు, భూకబ్జాలు**

దత్తక్షేత్రం కాలనీలో 202 ప్లాట్ ప్రక్కన జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఆర్డివో కు చరవాణి ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారులు స్పందించలేదు. (తరువాయి 4లో...)

# రెచ్చిపోతున్న ఇసుకాసురులు

- నిద్ర పోతున్న పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖ
- పోలీస్ స్టేషన్ మీదగా యథేచ్ఛగా ఇసుక దోపిడీ
- మేమింతే ఎవరు ఏమి చేస్తారంటున్న అక్రమ ఇసుకా సురులు

4



# కళాకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి




## ఎమ్మెల్యే దామచర్ల

## ఘనంగా ముగిసిన రంగ భూమి 7వవార్షికోత్సవ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)**

జిల్లాలోని కళాకారులందరికీ ప్రభుత్వ పరంగా తమ సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు పేర్కొన్నారు. జిల్లా రంగ భూమి కళా కారుల సంఘం వారి 7వ వార్షికోత్సవ వేడుకల ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. (తరువాయి 4లో...)

# అంతా కల్తీలమయం

## వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు

## పట్టించుకోని అధికారులు



**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 13)**

పశ్చిమ ప్రాంతంలో ప్రతి వస్తువు కల్తీమ యంగా మారింది. జిల్లా కేంద్రానికి దూరం గా ఉన్న ప్రాంతం కావడంతో కల్తీ రాయు ళ్లకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. నాసిరకం వస్తువులు, కల్తీ ఆహారాలను ప్రజలకు అంటగడుతూ లాభాలు గడిస్తు న్నారు. ప్రజలు మాత్రం వాటిని వినియోగించుకొని వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో నిత్యావసరాలు, నూనెలు, నెయ్యి తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఏది కొనాలన్నా భారంగానే ఉంది. ఇదే అదనుగా కల్తీ వ్యాపారులు విజృంభిస్తున్నారు. ఆయా వస్తువులను కల్తీ చేస్తూ లాభాలు గడిస్తున్నారు. గతంలో అధికారులు తరచూ తనిఖీలు చేస్తుండేవారు. దీంతో ఎక్కడో ఓ దగ్గర మాత్రమే కల్తీలు జరుగుతుండేవి. అయితే ఇప్పుడు తనిఖీలు జరగడం లేదు. దీంతో కల్తీలు రోజురోజుకూ అధికమవుతున్నాయి. కల్తీల దెబ్బకు ఇంట్లో తయారు చేసుకునే పదార్థాల వల్ల కూడా పట్టణ ప్రజలు అనారోగ్యం బారినపడే ప్రమాదం ఉంది. పండుగల సమయంలో (తరువాయి 4లో...)

# జిల్లా ఎస్పీగా ఏ ఆర్ దామోదర్



**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 13)**

రాష్ట్ర వ్యాప్తంగా 37 మంది ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరి నీరబ్ కుమార్ ప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీగా పని చేస్తున్న గరుడ్ సుమిత్ సునీల్‌ను డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వులిచ్చారు. ప్రకాశం జిల్లా పోలీస్ (తరువాయి 4లో...)

# విద్య, వైద్య ఆరోగ్యానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెద్దపీట

## పేదలకు మెరుగైన వైద్యం అందించడం మా ప్రభుత్వ ధ్యేయం

## వైసీపీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 13)**

విద్య, వైద్యం ఆరోగ్యానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. (తరువాయి 5లో...)



# త్రిశంకు స్వర్గంలో నివేశనా స్థలాలు, గృహాలు







స్థానిక వీఆర్ఓ అమూల్య భూకబ్జాలను ప్రోత్సహించారని తీవ్ర ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. దత్తక్షేత్రం కాలనీలో ఖాళీ స్థలములలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్ళి అక్రమ నిర్మాణాలను సకాలంలో అడ్డుకోవడంలో విఆర్ఓ అమూల్య పూర్తిగా విఫలం అయ్యారు. అందుకు ప్రధాన కారణం అవినీతికి పాల్పడి అక్రమార్కులకు ఆమె సహకరిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆర్డీవో విచారణ సమయంలో అక్రమ నిర్మాణాల విషయమై అధికారులకు స్పష్టమైన సమాచారం ఇవ్వకుండా దాటవేత ధోరణితో వ్యవహరించడం, రికార్డ్స్ వెంట తీసుకు రాకోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. అంతేకాకుండా చేనేతపురిలో సుమారు 100కు పైగా నివేశనా స్థలాలు ఒక్కొక్కటి 50 వేలు కు తగ్గకుండా అమ్మకాలు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. రోశయ్య ఎత్తిపోతల పథకం సొసైటీ చైర్మన్‌గా వ్యవహరించిన శ్రీరామమూర్తి, విఆర్ఓ అమూల్య సహకారంతో సుమారు 50కి పైగా గృహాలు అమ్మకాలు జరిగినట్లు తెలుస్తోంది. నిర్మాణం పూర్తికాకుండా ఆగిపోయిన ఇండ్లు బేస్ మెంట్ లేవల్ 20 వేలు, లింటేల్ లెవల్ 50 వేలు, స్లాబ్ లెవల్ 80 వేలు నుంచి లక్ష రూపాయలు వరకు అమ్మకాలు జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. రిటైర్డ్ తహశీల్దార్ లింగమహేశ్వరరావు పదవీవిరమణ సందర్భంగా నివేశనా స్థలాలు, గృహాలు అమ్మకాలు జరిపి పొజిషన్ సరిఫికేట్స్ మంజూరు చేసినట్లు తెలుస్తోంది. రిటైర్డ్ తహశీల్దార్ అశోకవర్ధన్ పదవీవిరమణ సందర్భంగా గత ఫిబ్రవరి నెలలో రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడి ఇంటి స్థలాలు కేటాయించడంపై లక్షల ర్రూప్పాయలు చేతులు మారాయని ప్రింట్ మీడియాలో పెద్దఎత్తున వార్తా కథనాలు ప్రచురితం అయ్యాయి. సదరు ఆరోపణలపై ఉన్నతాధికారులు నామ మాత్రపు విచారణ జరిపి రాజకీయ వత్తిడి కారణంగా బుట్టదాఖలు చేశారు.

**జర్నలిస్టల ముసుగులో...**

చీరాల నియోజకవర్గంలో జర్నలిస్టల కోటాలో చీరాలలో 3 సెంట్లు, వేటపాలెం దత్తక్షేత్రం కాలనీలో 6 సెంట్లు ఇంటి స్థలం ప్రకారం రెండు చోట్ల పొందడం గమనార్హం.

గత పదేళ్లుగా రాజకీయ నాయకుల తాబెదార్లుగా వ్యవహరించిన కొందరు జర్నలిస్ట్ ముసుగులో అక్రమ పద్దతుల్లో ఇంటి స్థలాలు పొందుతూ, తోటి జర్నలిస్ట్‌లకు ఇంటి స్థలం మంజూరు కాకుండా అడ్డుపడుతూ కుట్రపూరిత చర్యలకు పాల్పడటం వలన ఇటీవల బాధిత జర్నలిస్ట్‌లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. జర్నలిస్ట్‌ల ముసుగులో జరిగిన నివేశన స్థలాల పంపిణీ మీద కూడా పూర్తిస్థాయిలో విచారణ జరగాల్సిన అవసరం ఉంది.

# అంతా కల్తీలమయం



కల్తీలు మరింత తీవ్రం అవుతున్నాయి. కల్తీలు ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నా వ్యాపారులకు పట్టడం లేదు. పాలు, నెయ్యి, నూనెల కల్తీలతో కేన్సర్ తదితర తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. కల్తీ ఆవు నూనె వల్ల ఇటీవల ఢిల్లీలో 33 మంది డ్రాప్సీకా అనే కాలేయ సంబంధిత వ్యాధి బారినపడ్డారు. వంటనూనె, నెయ్యి, కొబ్బరినూనె వంటి వాటిని ప్యాకింగ్, ముద్రణ వివరాలు లేకుండా విక్రయించకూడదన్న నిబంధన ఉంది.

**పిండి వంటల్లోనూ కల్తీలు**

ప్రస్తుతం ఎక్కువమంది సంప్రదాయ వంటలను స్వీట్ల దుకాణాల్లో కొనుగోలు చేస్తున్నారు. పిండి వంటల తయారీలో ఎక్కువ శాతం కల్తీ నూనె, నెయ్యినే వాడుతున్నారు. చిరు వ్యాపా రులు రోడ్లపై బళ్లు పెట్టుకుని అరిశెలు, ఇతర పిండి వంటలు విక్రయిస్తున్నారు. వీటి నాణ్యతా ప్రమాణాలను అంచనా వేయడం, కల్తీలను అరికట్టడం అధికారులకు సమస్యగా మారింది. సవరించిన ఆహార భద్రతా ప్రమాణాల చట్ట ప్రకారం అమ్మకానికి ఉంచిన స్వీట్ల పై తయారీ వివరాలను ముద్రించాలి. అయితే జిల్లాలో ఏ ఒక్క వ్యాపారీ పిండి వంటలపై వివరాలను ముద్రించడం లేదు. వీటి లూజు విక్రయాలపై పూర్తి నిషేధం ఉంది. అయితే పశ్చిమ ప్రాంతంలో మాత్రం లూజు విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. పండుగల సమయంలో నెయ్యి, వంటనూనె వాడకం అధికంగా ఉంటుంది. కేజీ నెయ్యి రూ.800 వరకూ ఉండటంతో కల్తీరాయుళ్ల దృష్టి నెయ్యిపై పడింది. పిండి వంటల్లో వాడే బెల్లంలో 90 శాతం కల్తీనే ఉంటుంది.

**కల్తీ చేసేది ఇలా**

గోధుమ పిండిలో మైదా, శనగపిండిలో బఠాణీ పిండి కలుపుతున్నారు. పిచ్చికుసుమ గింజలు కలిసిన ఆవు నూనెను వంటల్లో వాడుతున్నారు. నెయ్యిలో ఆవు ఎముకల నుంచి తీసిన తేటను కలుపుతున్నారు. బరువు కోసం బంగాళ దుంపలను ఉడికించిన నీటిలో కలుపుతున్నారు. స్వచ్ఛమైన నెయ్యి చలికాలంలో గడ్డ కడుతుంది. కానీ మార్కెట్లో లభించే నెయ్యిలో ఇటువంటి గుణం కనిపించడం లేదు. కందిపప్పులో కేసరిపప్పు అనే పదార్థాన్ని కలుపు తున్నారు. ఇది తినడం వల్ల నాడీ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం. ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

అరిశెలు, ఇతర స్వీట్ల తయారీ. సమయంలో వాటి రంగు మరింత ఆకర్షణీ యంగా కనబడటానికి మెటానిల్ అనే కెమికల్ వాడుతుం టారు. ఇవి కలిసిన పదర్థాలను తినడం వల్ల జీర్ణవ్యవస్థ పూర్తిగా దెబ్బతిని క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉంది. అలాగే హెూటళ్లలో నాసిరకం పదార్థాలను, నిల్వ ఉన్న చికెన్ వాడుతున్నారు. రంగులు పూసి, వేపుళ్లు చేసి అందిస్తు న్నారు. దీనివల్ల కూడా వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది.

**ఫిర్యాదు చేసుకునే అవకాశం**

సవరించిన చట్టం ప్రకారం స్వీట్లు, పిండి వంటలు పాడైతే కూడా ఫిర్యాదు చేసుకోవచ్చు. గతంలో ఇటువంటి నేరాలకు పాల్పడిన వారికి జరిమానాలతో సరిపెట్టేవారు. 2019 సవరించిన చట్టప్రకారం రుచిగా లేని, గడువులోపే పాడైపోయే వాటిని అమ్మితే రూ.5 లక్షల జరిమానా. ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ సవరణలు చేసింది. పదార్థాలు కొనుగోలు చేసినప్పుడు రశీదు తీసుకుంటేనే ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉంటుంది.

**దాడులు నిర్వహిస్తున్నాం గరికపాటి ప్రభాకరరావు, కల్తీ ఆహార నియంత్రణ జిల్లా అధికారి, ఒంగోలు**




జిల్లాలో స్వీట్ షాపులు, ఐస్క్రీములు షాపులు, హెూటళ్లు దుకాణాలపై దాడులు నిర్వహిస్తున్నాం. నకిలీల ఆట కట్టిస్తున్నాం. ఆహార సంబంధిత వ్యాపారాలు నిర్వహించే వారు నిబంధనల ప్రకారం బిల్లులు, టాక్స్ ఇన్వాయిస్ ఫుడ్ లైసెన్స్ నెంబర్ను తప్పనిసరిగా ముద్రించాలి. స్వీట్ల తయారీదారులు వాటిపై తయారీ వివరాలను ముద్రించాలి. నిబంధనలు పాటించని వారిపై కేసులతో పాటు రూ.2 లక్షల వరకూ జరిమానా విధించే అధికారం ఉంది. ఇక లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసే వారికి 6 నెలల జైలు శిక్షతో పాటు, రూ.5 లక్షల వరకు జరిమానా విధించే అధికారం ఉంది.

# జిల్లా ఎస్పీగా ఏ ఆర్ దామోదర్

ట్రైనింగ్ కాలేజీ ప్రిన్స్‌పాల్‌గా పని చేస్తున్న ఏ ఆర్ దామోదర్‌ను ప్రకాశం జిల్లా ఎస్పీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దామోదర్ గతంలో ఒంగోలు, మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలో ట్రైనీ డిఎస్పీగా విధులు నిర్వర్తించారు. అంతే కాకుండా సంచలనం సృష్టించిన మున్నా భాయ్ కేసును చేధించి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. రేపో, మాపో ఆయన జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

# రెచ్చిపోతున్న ఇసుకాసురులు






**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జులై 13)**

ప్రభుత్వం ఎన్ని విధానాలు తెచ్చినా నిఘా నియంత్రణ విభాగాలు చర్యలు చేపడుతున్నా వారిని చాలెంజ్ చేస్తూ జరుగుమల్లి కేంద్రంగా ఇసుక దోపిడీ యథేచ్ఛగా సాగుతున్నా ఎవరూ ఏమీ చేయలేక పోతున్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రారంభించి పాలేరు పరీవాహక ప్రాంతంలో ఎక్కడా ఇసుక తవ్వకం, తరలింపుకి అనుమతి ఇవ్వక పోయినా జరుగుమల్లి కేంద్రంగా ఇసుక మాఫియా తన పని తాను కానిస్తుంది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక నియంత్రణ నిఘా కమిటీ పర్యవేక్షణ ఉండాలని చర్యలు చేపట్టినా ఇక్కడ అంతా మా ఇష్టం మేమింతే మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు అన్నట్లు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నా నియంత్రించే యంత్రాంగం కళ్ళు మూసుకుని ఉండిపోయింది. ఇసుక అక్రమ రవాణా సాగుతున్న విషయం తెలుసుకున్న ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ద్వారా నిర్మాణ అవసరాలకు ప్రజలకు ఇసుకను అందుబాటు లోకి తెచ్చినా స్థానికంగా నియంత్రణ పర్యవేక్షణ చేయాల్సిన యంత్రాంగం నిర్వాకం ఇసుక అక్రమ రవాణా చెలామణి చేస్తున్న వారికి వత్తాసు ఉన్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, రెవెన్యూ విజిలెన్స్ అధికారులు స్పందించి ఇసుక మాఫియా ముఠాల ఆట కట్టించి ప్రజలకు ఉచిత ఇసుక విధానం ఫలితాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# కళాకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

సిపీఎన్ రీడింగ్ రూమ్ ఆవరణలో శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే కళాకారులకి మేలు జరిగిందని గుర్తు చేశారు. ఎన్టీఆర్ కళాక్షేత్రం ఏర్పాటుతోపాటు. ఆంధ్ర ప్రదేశ్ నాటక ,సంగీత, సాహిత్య అకాడమీ డైరెక్టర్లుగా ఒంగోలుకు చెందిన వారిని నియమించిన సంగతి గుర్తు చేశారు. .కళాకారుల గుర్తింపు కార్డులు, పింఛన్లు, అవార్డు లు, మొదలైన విషయాలన్నిటిలో తమ ప్రభుత్వం చేసిన కృషిని వివరించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వపరంగా జరిగే వివిధ కార్యక్రమాలలో కళాకారులకు తగిన అవకాశాలు కల్పించడంతోపాటు, వారు తమకు వివరించిన అనేక సమస్యల్ని పరిష్కరిస్తామన్నారు. సభా పరంపరలో భాగంగా చందు డాన్స్ అకాడమీ చిన్నారులు తమ నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఇదే సభలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, భాజపా జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ, నవ్యాంధ్ర రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షురాలు తేళ్ల అరుణ, తమ ప్రసంగాలలో జిల్లాలోని కళారంగ ఖ్యాతిని కొనియాడారు. ఎందరో లబ్ద ప్రతిష్టలైన కవులు, గాయకులు, రచయితలు నటులు ,దర్శకులకి ప్రకాశం జిల్లా పుట్టినిల్లని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో వందలాదిమంది ప్రేక్షకులు వీక్షించే అధునాతనమైన ఆడిటోరియం నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం, కళాకారులు, ఈ విషయాన్ని వీలైనంత తొందరలో సానుకూలం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావుని ఘనంగా సత్కరించారు. రంగభూమి అధ్యక్షులు బేతంశెట్టి హరిబాబు, ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్, కోశాధికారి ధేనువకొండ వెంకట సుబ్బారావులు గత ఏడు సంవత్సరాలుగా తాము చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. సహకారమిస్తున్న దాతలకు జిల్లా కళాకారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇదే ప్రోత్సాహం అందించాలని కోరారు.



# విద్య, వైద్య ఆరోగ్యానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెద్దపీట





శనివారం పొదిలి ప్రాంతీయ వైద్యశాలను మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి గోడలపై నాటి ముఖ్యమంత్రి జగన్ ఫోటోలు ఉండడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ప్రభుత్వ భవనాలపై నాటి ముఖ్యమంత్రి ఫోటోలు ఉండటం ఏంటని అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆస్పత్రిలో రికార్డులు పరిశీలించి, ఆస్పత్రిలో అందుతున్న వైద్యంపై మంత్రి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యులు ఉన్నా వైద్యం చేయకుండా రోగులను బయట ఆసుపత్రులకు పంపిస్తున్నారని రోగులు, స్థానిక ప్రజలు మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలను ఏదో ఉద్ధరించామంటూ గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, అందుకు ఈ ఆసుపత్రిలో పరిస్థితిలే నిదర్శనం అన్నారు. ఆస్పత్రిలో రోగులకు సరిపడా పరికరాలు అందుబాటులో లేవన్నారు. రక్త నిల్వ కేంద్రం ఉన్నా రోగులకు ఉపయోగపడం లేదన్నారు. త్వరలోనే ఆసుపత్రికి కావలసిన పరికరాలు అందుబాటులోకి తెస్తామని రక్తనిల్వ కేంద్రం కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి అన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్య ఆరోగ్యానికి పెద్ద పెద్ద వేస్తుందని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమన్నారు. వైసిపి హయాంలో మాదిరి ఉద్యోగులు నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని, ఉద్యోగులతో మా ప్రభుత్వం ఫ్రెండ్లీగా ఉంటుందని ఉద్యోగులు కష్టపడి పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు రావాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు చక్రవర్తి, మండల, పట్టణ టీడీపీ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, ముస్లిం మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్





మహమ్మద్, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, బుచ్చిబాబు, ఇతర నాయకులు, పార్టీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందులను పరామర్శించిన ఏపీయుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 13)
ఇటీవల కాలికి శస్త్ర చికిత్స అనంతరం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని శనివారం ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు కలసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఐవి వెంట యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్‌వీ రమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి మోహన్‌రెడ్డి, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్ కె బాజివలి, కోశాధికారి డి బాబి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె అన్ను, నాయకులు బీవీ సుబ్బారావు, ఎమ్‌టి నారాయణరెడ్డి, ఎం పవన్, వి వాసు, శ్రీనివాసరావు, తదితరులు వున్నారు.

## టీడీపీలోకి వైసీపీ కార్పొరేటర్ తేళ్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)
ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని పేర్నమిట్ట గ్రామానికి చెందిన కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్ టీడిపి కండువా కప్పుకున్నారు. తేళ్ల చంద్రశేఖర్‌కి టీడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు టీడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కార్పొరేటర్ వేమూరి మాల్యాద్రి తదితరులు ఉన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి అందరూ సహకరించాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 13)
కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడ నెలకొని ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆసుపత్రిలోని మురుగునీరు బయటకు వెళ్లేందుకు వీలు లేక ఆసుపత్రి ప్రాంగణంలోనే నిల్వ ఉన్నట్టు ఆయన గమనించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే డ్రైనేజీ సరిచేసి ఆసుపత్రి ప్రాంగణంలోని మురుగునీరు బయటకు వెళ్లే విధంగా అన్ని రకమైన చర్యలు తీసుకుని ఆసుపత్రి ప్రాంగణంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చూసుకోవాలని చైర్మన్ అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి అందరూ సహకరించాలని దాతలు ముందుకు వచ్చి ఆసుపత్రి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, అప్పుడే ఆసుపత్రికి అభివృద్ధికి తోడ్పడ గలరని వారు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో త్వరలో 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయ్యే విధంగా పనులు జరుగుతున్నాయని, కనిగిరిలోని పట్టణమునకు నడిబొడ్డులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి పేద ప్రజలకు చాలా వసతిగా అనుకూలంగా ఉందన్నారు. అందరూ ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర రూపం దాల్చనున్న తాగునీటి సమస్య ముందు చూపులేని ప్రభుత్వాలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 13)
కనిగిరి సమగ్ర రక్షిత మంచినీటి పథకం 2002లో పనిచేయడం ప్రారంభించింది. 2010 నుండి కనిగిరి నగర పంచాయతీ వారు నిర్వహిస్తున్నారు. కనిగిరి మంచినీటి పథకానికి దర్శి నుండి సాగర్ నీరు సరఫరా జరుగుతుంది. గత 2023 ఆగస్టు నుండి నీటి సరఫరా పైపులు లీకేజీ(16 చోట్ల) కారణంగా నీటి సరఫరా ఆగిపోయింది. 11 నెలలుగా లీకులు పూడ్చే పని సాగదీతతా ఏమిటో అర్థం కాని పరిస్థితి. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం పునుగోడు వద్దనున్న రక్షిత మంచినీటి సరఫరా పథకం నుండి, కనిగిరి నగర పంచాయతీకి 11 నెలలుగా నీరు సరఫరా జరుగుతుంది. పునుగోడు రక్షిత మంచినీటి పథకానికి రామతీర్థం జలాశయం నుండి (54 కిలోమీటర్ల దూరం) నీరు సరఫరా జరుగుతుంది. రామతీర్థం జలాశయం నీరు అడుగంటినందున కనిగిరికి నీరు సరఫరా చేయలేమని పునుగోడు పథకం అధికారులు మొత్తుకుంటున్నా, ప్రజాప్రతినిధుల ఒత్తిడి, ప్రజల అవసరాలను కాదనలేని స్థితిలో పడ్డారు. హెచ్ ఎం పాడు మండలానికి చంధవరం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి నీటి సరఫరా మండలం నందలి వాలిచర్ల, నందనవనం, కూటాగుండ్ల, హాజీపురం సంపులకు నీరు చేరుతుంది. అక్కడినుండి ట్యాంకులకు నీటిని పంపింగ్ చేయడం జరుగుతుంది. పునుగోడు రక్షిత మంచినీటి పథకం ఫేస్ వన్ 2012లో వినియోగంలోకి వచ్చింది. ఇందులో కనిగిరి 87 గ్రామాలు, పీసీపల్లి 39 గ్రామాలు ఉన్నవి. ఫేజ్ టు 2014లో వినియోగంలోకి వచ్చింది. ఇందులో పామూరు 62 గ్రామాలు, వెలిగండ్ల 36, మర్రిపూడి 6, మొత్తం 230 గ్రామాలు ఉన్నవి. ఫేస్ 3 ఇంకను పూర్తి కాలేదు. ఇది పూర్తి అయితేనే సిఎస్పురం మండలానికి త్రాగు నీరు ఇవ్వగలు గుతారు. ప్రస్తుత పరిస్థితి ఏమంటే రామతీర్థంలో జలాశయంలో అడుగంటిన నీటిని పునుగోడు పథకముకు పంపిణీ చేస్తున్నారు. నీటి సరఫరాకు ఏర్పాటు చేసిన జి ఆర్ పి పైపుల సైజు 2 అడుగుల వ్యాసం కలిగినవి కావడం, పంప్ సెట్ కెపాసిటీ 150 హార్స్ పవర్ అధిక ఒత్తిడితో నీటిని పంపిణీ చేయవలసి ఉన్నందున, ప్రస్తుతం ఉన్న పైపుల సామర్థ్యం చాలక తరచూ పగిలిపోవడం లీకేజీలు రావడం జరుగుతుంది. 1290 కోట్ల నిధులతో ఏర్పాటు చేస్తున్న వాటర్ గ్రిడ్ కింద (కనిగిరి, మార్కాపురం, ఎర్రగొండపాలెం నియోజక వర్గాల త్రాగునీటి అవసరాలకుగాను) నిర్మాణం చేస్తున్నారు. ఇందులో భాగంగా కనిగిరి టౌన్ కాశిరెడ్డి కాలనీ వద్ద వాటర్ ట్యాంకును నిర్మాణం చేస్తున్నారు.. 1290 కోట్ల ఖర్చుతో కూడిన వాటర్ గ్రిడ్ పథకం ద్వారా వెలుగొండ ప్రాజెక్టులో భాగంగా ఉన్న, గొట్టిపడియ జలాశయం నుండి కనిగిరికి నీటి సరఫరాకు రూపకల్పన చేస్తున్నారట. మరి వెలుగొండ ప్రాజెక్టు పూర్తయ్యేది ఎప్పుడని ప్రశ్నిస్తున్నారు. నిర్వాసితుల సమస్య, కొరవ భూసేకరణ, ఈపాటికే కాంట్రాక్టర్లకు చెల్లించవలసిన బకాయిలు, ప్రాజెక్టు పూర్తయ్యేందుకు ఇంకను అవసరమైన నిధులు కనీసం మూడు వేల కోట్లు కేటాయించి విడుదల చేయాలి. ఇది ఎన్ని ఏళ్లకు పూర్తయ్యేనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వరదనీటి ఆధారంగా నిర్మించిన వెలుగొండ నిండే దెన్నడు. కనిగిరి ప్రాంతానికి సాగు నీటి గ్యారెంటీ, త్రాగునీటి గ్యారెంటీ ఎక్కడ అని ప్రజలు అంటున్నారు.

**సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నిర్మాణమే శరణ్యం..**

కనిగిరి పెద్ద చెరువు నాగుల చెరువులను సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులుగా నిర్మాణం చేస్తే నీటి నిల్వలకు గ్యారెంటీ ఉంటుంది. అదే సందర్భంలో భూగర్భ జలాల నీటిమట్టం పెరుగుతాయి. తద్వారా బోర్లు పూర్తిస్థాయిలో వినియోగం లోకి వస్తాయి. చెరువుల నుండి నీరు ఆవిరి రూపంలో పోతుంది కదా అనే చొప్పదంటు ప్రశ్నలను పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదు. త్రాగునీటి నిల్వలు ఉంటేనే నీటి సరఫరాకు గ్యారెంటీ ఉంటుంది. ఎక్కడి నుండో రావాలి. అవి వస్తేనే నీరు అంటే గొంతు తడారిపోవడం ఖాయం. సమస్య తీవ్రతను ఇప్పటికైనా పాలకులు,అధికారులు గుర్తించాలని పీవీ శేషయ్య సిపిఎం జిల్లా నాయకులు కోరుతున్నారు.

## విజయవంతంగా కంటి ఆపరేషన్

### క్షేమంగా ఆదోనికి తిరిగి వచ్చిన 125 మంది రోగులు







(షణ్ముఖ వెలుగు, అధోని, జులై 13)
గతవారం ఆదోని పట్టణ ప్రపంచ ఆరోగ్య మహాసభ (వామ్ ), అవోపా వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ , నంద్యాల శాంతిరాం హాస్పిటల్ వారి సహకారంతో శ్రీ కాకుబాళ్ నగేష్ సౌజన్యంతో, హరళయ్య గుడి నందు జరిగిన క్యాంపులో కంటి ఆపరేషన్‌కు సెలెక్ట్ అయిన 125 పేషెంట్లు విజయవంతంగా కంటి ఆపరేషన్ ముగించుకొని క్షేమంగా ఆదోనికి తిరిగి వచ్చారని ఆదోని పట్టణ వామ్, అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆపరేషన్ చేయించుకున్న పేషెంట్లను ఆదోనిలో దింపుకొని వారికి ఆసుపత్రిలో అందిన సౌకర్యాలను, ఆపరేషన్ జరిగిన వివరాలను కుశల ప్రశ్నలు వేసి, వారికి అన్ని రకాల సేవలు సక్రమంగా అందినాయని తెలుసుకొని, సంతృప్తి చెంది పేషంట్లను వారి స్వస్థలాలకు క్షేమంగా సాగనంపారు. ఈ కార్యక్రమంలో వామ్ అధ్యక్ష, కార్యదర్శులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, ఎన్ రఘు కోశాధికారి, యాదగిరి వెంకటేశ్వర్లు, ప్రతాప్ ఈరన్న శెట్టి, సౌజన్యకర్త కాకుబాళ్ నగేష్, తదితరులు పాల్గొన్నారు

# 16న మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ మహాసభలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)

మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఒంగోలు నగర్ 6వ మహాసభలో జులై నెల 16వ తేదీన జయప్రదం చేయాలన్నారు. స్థానిక సిఐటి జిల్లా కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆరు మహాసభ జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరించారు. జులై నెల 16వ తేదీన కాపు కళ్యాణ మండపంలో జరుగుతుందన్నారు. ఈ మహా సభలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమా మహేశ్వరరావు, అధికారులు, సిఐటియు జిల్లా నాయకులు మున్సిపల్ ఇంజనీరింగ్ క్లాబు డ్రైవర్లు , హెవీ వెహికల్ డ్రైవర్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఈ మహాసభల్లో పాల్గొంటున్నారని తెలిపారు. గత నాలుగున ఉద్యోగుల కార్మికుల సమస్యలపై పోరాటం చేసి పక్షాన కార్మిక పక్షాన నిలబడే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం కోసం వేదిక్ ఖాన్ అని తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటనపల్లి శ్రీనివాసులు, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టీ మహేష్ ,యూనియన్ రాష్ట్ర నాయకులు కే సామ్రాజ్యం, యూనియన్ జిల్లా కార్యదర్శి కొన్నుపాటి శ్రీనివాసరావు, యూనియన్ ఒంగోలు నగర అధ్యక్ష కార్యదర్శులు కే గోపి, యు రత్నకుమారి నాయకులు టి విజయ, ఎం శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# కొలనుకొండ హరేకృష్ణ గోకుల్ క్షేత్రంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ

## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ అనంతశేష స్థాపనలో సీఎం, మంత్రులు

(షణ్ముఖ వెలుగు, గుంటూరు, జులై 13)

గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కొలనుకొండలోని హరే కృష్ణ గోకుల్ క్షేత్రంలో నిర్మించే శ్రీ వేంకటేశ్వర ఆలయానికి అనంత శేష స్థాపన జరిగింది. సీఎం చంద్రబాబు, సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ,మంత్రి నారాయణ చేతుల మీదుగా అత్యంత వైభవంగా అనంత శేష స్థాపన కార్యక్రమం వైభవంగా జరిగింది.





వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా గర్భాలయంలో అనంత శేష స్థాపన కార్యక్రమం జరిగింది. అంతకు ముందు గోకుల్ క్షేత్రంలో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి నారాయణ, జస్టిస్ ఎన్వీ రమణ పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారి నెల రోజులైనా మారని అధికారుల తీరు

## శిలాఫలకాలపై చిర్రెత్తిన మంత్రి

## అధికారుల నిర్లక్ష్యం ఇదే సాక్ష్యం

## తక్షణమే శిలాఫలకాలు మార్చాలి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 13)

పొదిలి ప్రభుత్వ వైద్యశాలను శనివారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖమంత్రి డోలా శ్రీ బాల వీరంజనేయస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారుల తీరుమారాలన్నారు. పొదిలి ప్రభుత్వ వైద్యశాలలో అందరు డాక్టర్లు ఉన్నారు. చిన్న, చిన్న సౌకర్యాల లోపాలున్నాయి. వాటిని సరిదిద్దుతామని స్పష్టం చేశారు. హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం మారి నెల రోజు లైనా అధికారుల తీరు మారలేదని మండిపడ్డారు. పొదిలి ప్రభుత్వ వైద్యశాల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కాన్పులు లేవు, రక్త నిల్వల కోసం ఏర్పాట్లు సరిగాలేవు. చిన్నపాటి వైద్యానికి కుడా ఒంగోలు రెఫర్, రాత్రి పూట డాక్టర్లు ఉండటం లేదని రోగుల నుంచి తమకు ఫిర్యాదులు అందాయన్నారు. దీనిపై మంత్రి స్పందించారు. ప్రక్షాళన చేస్తాం, లోపాలను సరిదిద్దుతామన్నారు. ఈ ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. తమ ప్రభుత్వం ఉద్యోగులకు స్నేహ హస్తం అందిస్తామన్నారు. ఉద్యోగులకు రావల్సిన వన్ని ఇస్తామన్నారు. ఓపి కేంద్రం వద్ద ఉన్న గత ప్రభుత్వ లోగోను ఓ కార్యకర్త చించివేశారు. వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.

# మండల విద్యాశాఖ అధికారుల 2 సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక







(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 13)

గుంటూరులో మండల విద్యాశాఖ అధికారుల 2 సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారిగా రాజాల కొండారెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా దేవి రెడ్డి రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గిరిధర శర్మ, డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలుగా యువీ నారాయణ రెడ్డి, ఆర్ శ్రీనివాసులు, మహిళా కార్యదర్శిగా బి రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కారంచేడు నరమేధానికి నిరసనగా 17న స్మారక సభలు జరపాలి

## దళిత నేత నీలం నాగేంద్రరావు పిలుపు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)

దళిత ఉద్యమానికి ఊపిరిగా నిలిచి, విప్లవోద్యమం కులాన్ని అంగీకరించేలా చేసిన కారంచేడు మారణ హోమంలో అమరులైన దళితులకు నివాళిగా జూలై 17న స్మారక సభలు నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, కారంచేడు నరమేధంలో అసువులు బాసిన మాదిగల నెత్తుటి ధార దళిత ఉద్యమానికి నాంది పలికిందన్నారు. 1985 జూలై 17న కారంచేడు కమ్మ కులస్తుల దాడిలో వందలాది మంది గాయపడ్డారని, దుడ్డు వందనం, దుడ్డు రమేశ్, తేళ్ళ మోషే, తేళ్ళ ముత్తయ్య, తేళ్ళ యెహోషువా, దుడ్డు అబ్రాహాంలు మరణించారన్నారు. ఈ మారణ హోమంతో రగిలిపోయిన దళిత బహుజనులు ఆత్మగౌరవం కోసం దళిత మహాసభను ప్రకటించారన్నారు. కారంచేడు మారణ హోమం తరువాత మాల, మాదిగ, కొందరు బహుజన యువకులు తమ చదువులు ఆపేసి, దళిత ఉద్యమం కోసం జీవితాలను త్యాగం చేశారన్నారు. కారంచేడు ఉద్యమం దేశవ్యాప్తంగా దళిత యువతను చైతన్యం చేసిందన్నారు. కారంచేడు ఉద్యమం నుంచే దళితులు ఆత్మగౌరవంతో బ్రతకడానికి అనివార్యంగా మారిందన్నారు. కులాన్ని గుర్తించడానికి నిరాకరించిన నక్సలైట్ పార్టీ తుపాకులు కళ్ళు తెరిచాయన్నారు. ఈ దేశంలో కులం లేదు, ఉన్నది వర్గం మాత్రమే అని చెప్పిన పీపుల్స్ వార్ నక్సలైట్లు కారంచేడు మారణ హోమానికి కారణమైన దగ్గుబాటి చెంచురామయ్యను ఆయన ఇంటిలోనే కాల్చి చంపారన్నారు. కారంచేడు నరమేధం జరగక ముందు వరకూ కులం చెప్పుకోవడానికి బిడియపడ్డ ఎస్సీ ఎస్టీ,బీసీ కులాలు కుల సంఘాల ఉద్యమాలను మొదలుపెట్టాయన్నారు. కారంచేడు మారణ హోమం నేపథ్యంలో ఉవ్వెత్తున ఎగిసిన దళిత ఉద్యమం భారతదేశంలోని దళితులకు ఆత్మస్థైర్యాన్ని ఇచ్చిందన్నారు. కారంచేడు దళిత ఉద్యమంతో మొదలైన సామాజిక చైతన్యం నేడు పార్లమెంటులో 50 మంది ఎంపీలు ప్రమాణ స్వీకారం చేస్తూ జై భీమ్ అని నినదించేలా చేసిందన్నారు. జూలై 17న వాడవాడనా కారంచేడు మృతవీరుల, దళిత ఉద్యమకారుల స్మారక సభలు నిర్వహించాలని నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి, వరకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం ఎమ్మెల్యే కందులను పరామర్శించిన రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 13)

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పరామర్శించారు. శనివారం మంత్రి మార్కాపురంలోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి ఆరోగ్య పరిస్థితిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని, త్వరగా కోలుకొని అసెంబ్లీకి రావాలని ఆకాంక్షిస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో మంత్రితోపాటు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ మొక్కల గడ్డ మల్లికార్జున, ముద్దు వెంకట్ రెడ్డి, పెద్దరవీడు మండలం మాజీ మండల కన్వీనర్ కొట్టం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, తాళ్లపల్లి సత్యనారాయణ, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఆ రూట్‌లో బస్సులకు అనుమతి లేదు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 13)

నెల్లూరు నుంచి బుచ్చి, సంగం, ఆత్మకూరు, కడప, కర్నూలు రూట్ వెళ్ళు మార్గంలో వేంకటేశ్వర పురం రైల్వే బ్రిడ్జి డ్యామేజ్ అవడం వలన బస్సులు అనుమతించడం లేదని అధికారులు తెలిపారు. నెల్లూరు టు పామూరు బస్ లను ఇరుకుల పరమేశ్వరి ( వయా జొన్నవాడ) , బుచ్చి రెడ్డి పాలెం రూట్ నందు మిగిలిన బుచ్చి సర్వీసులు, ఆత్మకూరు, కడప మిగిలిన బస్‌లు వయా కోవూరు సాయిబాబా గుడి మీద కోవూరు టౌన్ మీద, సాలిచింతల మీద బుచ్చి.. వెళ్లవలెను. డౌన్ వేంకటేశ్వర పురం బ్రిడ్జి క్రింద రావలసిందిగా ట్రాఫిక్ పోలీస్ వారు సూచించారు. సంఘటన స్థలానికి బీఎస్ఎం, బస్ స్టాండ్, ఏడీసీలతో వెళ్లి పరిశీలించారు.

# అమ్మకు వందనం కాదు... వంచన
# మాజీ మంత్రి కాకాణి
# జగన్ పై అక్రమ కేసు నమోదు దుర్మార్గం

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 13)**
నెల్లూరు నగరంలోని డైకస్ రోడ్డులోని తన క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా, రాజ్యాంగం మారుతుందని అనుకోవడం లేదన్నారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు చూస్తుంటే... ఎప్పుడు లేని సంప్రదాయాలను రాష్ట్రంలో తీసుకువస్తున్నారన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు సానుభూతిపరులపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు. చివరకు వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పైన కూడా కేసు నమోదు చేశారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీగా గెలిచినప్పటి నుంచి రఘురామకృష్ణరాజు ముఖ్యమంత్రితో పాటు, ప్రభుత్వంపై, పార్టీపై విమర్శలు చేశారన్నారు. ఆయనపై వచ్చిన ఆరోపణలతో సీఐడీ కేసు నమోదు చేసి, విచారించిందన్నారు. రఘురామ కృష్ణంరాజు పై ఎటువంటి దాడి జరగలేదని సాక్షాత్తు విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందన్నారు. మూడు సంవత్సరాల క్రితం జరిగిన పాత కేసులో జగన్మోహన్ రెడ్డిని చేర్చి, కక్షపూరితంగా కేసు నమోదు చేశారని ఆరోపించారు. ఇప్పుడు కేసులు నమోదు చేయడాన్ని చూస్తే.. రాజకీయ కక్ష సాధింపు అని స్పష్టంగా కనబడుతుందన్నారు. ఇది కేవలం దురుద్దేశంతోనే కేసు నమోదు చేసిందేనని విమర్శించారు. ఇప్పుడు ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై, దూరాగతాలపై చంద్రబాబు బాధ్యత వహిస్తారా అని ప్రశ్నించారు. ఒక దుష్ట సంప్రదాయాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెడుతుందని దుయ్యబట్టారు. జూన్ 4 న ఎన్నికల ఫలితాలు వస్తే, జూన్ 11న ఈమెయిల్ లో రఘురామ కృష్ణంరాజు ఫిర్యాదు చేశారన్నారు. పోలీసులు జూన్ 10వ తేదీన అనగా ఒక రోజు ముందే లీగల్ ఒపీనియన్ తీసుకున్నారన్నారు. దీన్ని బట్టి చూస్తే జగన్మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ చేస్తున్న కుట్ర అర్థమవుతుందన్నారు.



**తల్లికి వందనం కాదు... వంచన**
పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికీ తల్లికి వందనం ఇస్తానని చంద్రబాబు చెప్పారు. కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నా, ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15 వేలు చొప్పున తల్లికి వందనం ఇస్తానని ఎన్నికల సభల్లో హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ లో ఒక్కో పథకానికి ప్రజలకు ఇచ్చిన హామీలకు భిన్నంగా తూట్లు పొడుస్తున్నారు. తల్లికి వందనం జి.ఓ.జారీ చేసి, ప్రతి బిడ్డకు 15 వేలు కాకుండా, ఆధార్ కార్డు వివరాలు ఇవ్వాలని కోరారు. దీనిపై వైసిపి నేతలు ప్రశ్నిస్తే, ఇప్పుడు ఇంకా మార్గదర్శకాలు ఇవ్వాలని చెబుతున్నారు. సంవత్సరానికి ప్రతి తల్లికి లేదా సంరక్షకుడికి మాత్రమే రూ.15 వేలు ఇస్తామన్నారు. విద్యార్థులకు, తల్లులకు ఆధార్ లింక్ చేసే పద్ధతి ఎప్పటి నుంచో ఉంది. ఇప్పటికైనా, ప్రతి విద్యార్థికీ తల్లికి వందనం ఇస్తారో లేదో స్పష్టం చేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉంటే, ఈ సమయానికే అమ్మ ఒడి కింద ఆర్థిక సహాయం అందేదన్నారు. చంద్రబాబు అంటేనే మోసం అని రుజువైందన్నారు. ఉచిత ఇసుక అని చెప్పారు. వైసిపి హయాంలో రూ.3 వేలు పడేది. ఈ ప్రభుత్వంలో ఇప్పుడు యూనిట్‌కు రూ.3,200 పడుతోందన్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత స్టాక్ పాయింట్లలోని ఇసుకను టిడిపి నేతలు దోచుకున్నారన్నారు. శ్వేత పత్రాల్లో అన్నీ అవాస్తవాలు చెబుతున్నారు. విద్యుత్ చార్జీలు పెంచబోమని ఎన్నికల సమయంలో చెప్పారు..ఇప్పుడు దానిపై చంద్రబాబు మాటను దాటవేస్తున్నారు. రైతుల మోటార్లకు మీటర్లు బిగించము అని చంద్రబాబు స్పష్టత ఇవ్వాలి. అప్పట్లో ప్రతి అంశం పై ట్విట్టర్ లో లోకేష్ విరుచుకుపడేవారు. ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదన్నారు. లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యా శాఖకు చెందినదే తల్లికి వందనం పథకం. పవన్ కళ్యాణ్ కూడా ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామని చెప్పారు ఆయన కూడా ఈ విషయం పై స్పందించాలి. చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నిలబెట్టుకోవాలని మాజీ మంత్రి కాకాణి అన్నారు.

## ఇరిగేషన్ పనుల పై ఎమ్మెల్యే సోమిరెడ్డి సమీక్ష





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 13)**
ఇరిగేషన్ పనులపై నెల్లూరులోని వేదాయపాళెం కార్యాలయంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమీక్షించారు. రేపు నెల్లూరు జిల్లాలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటన నేపథ్యంలో పెండింగ్ పనులతో పాటు కొత్తగా చేపట్టాల్సిన పనులపై చర్చించారు. సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని పెండింగ్ పనులతో పాటు వాటి విషయంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరా తీశారు. రైతుల అవసరాల నేపథ్యంలో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులపై అధికారులతో పాటు ఐదు మండలాల నాయకులతో సోమిరెడ్డి చర్చించారు. సంబంధింత ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

## బీచ్ కబడ్డీ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 13)**
ఆగస్టు 2, 3, 4 తేదీల్లో ఇందుకూరుపేటలోని ఎంకేఆర్ హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న 11వ ఆంధ్ర రాష్ట్ర బీచ్ కబడ్డీ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆవిష్కరించారు. శనివారం నెల్లూరులోని వి.పి.ఆర్ నివాసంలో కబడ్డీకి సంబంధించి పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. ఆగస్టు 2, 3, 4 తేదీల్లో జరిగే ఈ పోటీలను ప్రజలందరూ విజయవంతం చేయాలన్నారు. ప్రతి రోజు సాయంత్రం 4 గంటలకు కబడ్డీ పోటీలు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో కబడ్డీ పోటీలు జరుగుతాయని, క్రీడాభిమానులు తప్పకుండా పోటీలు విజయవంతం అయ్యేలా కృషి చేయాలన్నారు. ఇలాంటి పోటీల వల్ల గ్రామస్థాయిలో ఉన్న ప్రతిభ రాష్ట్రస్థాయికి తెలుస్తుందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, వీరేంద్రనాయుడు, చెంచు కిషోర్, పముజుల రవి, శ్రీనివాస్, కిరణ్, హరీష్, విజయ్, ఇతర ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రకాశం జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మన్ గాడి మహేంద్ర ను సన్మానించిన ముస్లిం యువత



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 13)**
ఇటీవల హ్యూమన్ రైట్స్ ప్రకాశం జిల్లా చైర్మన్ పామూరు పట్టణానికి చెందిన గాడి మహేంద్ర నియమితులయ్యారు. శనివారం స్థానిక ఆకుపాటి రియలస్టేట్ ఆఫీసు నందు ముస్లిం యువత శాలవ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్ అఫ్రీద్, ముస్లిం యువత, ఆకుపాటి మిత్ర బృందం పాల్గొన్నారు.

# మంత్రి ఆనంతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి భేటీ









**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 13)**
రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం నెల్లూరులోని సంతపేటలో ఉన్న ఆనం నివాసానికి ప్రశాంతిరెడ్డి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణరెడ్డికి పుష్పగుచ్ఛం, వినాయక ప్రతిమ అందించి సత్కరించారు. అనంతరం ఆనం రామనారాయణరెడ్డితో భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. కోవూరు నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధి విషయమై ఆనం దృష్టికి తీసుకువెళ్లారు. నియోజకవర్గంలోని పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు సహాయ, సహకారాలు అందించాలని మంత్రిని కోరారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా తన పూర్తి సహకారం ఉంటుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గారు స్పష్టం చేశారు. ఆనం రామనారాయణరెడ్డిని కలిసిన వారిలో టీడీపీ ముఖ్య నాయకులు కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, వీరేంద్రనాయుడు, అశోక్‌రెడ్డి, చెంచు కిషోర్, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్





**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, జులై 13)**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ పెద్ద దోర్నాల మండలంలోని చింతల,కొర్రప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల పరిధిలోనీ దోర్నాల, అయినముక్కల, కొర్రప్రోలు,చింతల, ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఎస్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పరిశుభ్రత పరిశీలించి, అధ్యాపకులకు సూచనలు ఇచ్చారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనారోగ్య లక్షణాలు ఉన్నచో వెంటనే ఆరోగ్య సిబ్బందికి కానీ వైద్యాధికారులకు తెలియ చేయాలని తెలిపారు. వైద్య సిబ్బందికి తరచూ రెసిడెన్షియల్ పాఠశాలను తరచూ సందర్శించి విద్యార్థుల ఆరోగ్యస్థితినీ తెలుసుకోవలసిందిగా సూచించారు. పాఠశాలలో పెండింగ్ ఉన్న సికిల్ షెల్ అనిమియ పరీక్షలు 100 శాతం పూర్తి చేయాలని,అలాగే ఆన్ లైన్ కూడా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతల,కొర్ర ప్రోలు వైద్యాధికారులు డాక్టర్.యం.యాగ్నిక్,డాక్టర్.ఆర్.సాయి ప్రశాంతి, ఏ.శంకర్ రెడ్డి,డాక్టర్. టి. లక్ష్మీ నారాయణ, పి.హెచ్.యన్. పి. సూర్య కుమారి, సూపర్ వైసర్ కే.పద్మావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరాధనోత్సవాలకు శ్రీకారం



- 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణ
- భక్తి గీతాల ఆలాపనతో అలరించిన వినోద్ కుమార్
- భక్తులతో కళకళలాడిన శ్రీగిరి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కొలువైన శ్రీగిరి క్షేత్ర పాలకుడు శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలు శనివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని, అభయాంజనేయ స్వామి వారిని దర్శించి పులకితగాత్రులయ్యారు. ఆలయ అర్చకులు వేద పండితులు అభయాంజనేయ స్వామి వారికి అర్చన అభిషేకం తిరుమంజనం నిర్వహించారు. 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం ఊంజల సేవ నేత్ర పర్వంగా జరిగింది. శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు ప్రముఖ గాయకులు వి వి ఎస్ వినోద్ కుమార్ ఆలపించిన హనుమాన్ చాలీసాతో పాటు హనుమత్సంబంధమైన భక్తి రస సంకీర్తనలు భక్తులను అలరించాయి. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి గాయకులు వినోద్





కుమార్ ను ఘనంగా సత్కరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**14 న జరిగే కార్యక్రమాలు :**

అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధన ఉత్సవాలలో భాగంగా జులై 14 వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు హనుమద్ హెూమం, పూర్ణాహుతి, సాయంత్రం 5.30 లకు విష్ణు సహస్ర నామ పారాయణ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

# లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయడం

## అభినందనీయమం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 13)

అంతర్జాతీయ ప్రమాణాలలో ఒంగోలులో షటిల్ కోర్టు ఏర్పాటు చేసి ఎంతో మంది క్రీడాకారులను తీర్చిదిద్దుతున్న లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయటం అభినందనీయమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీలో 51 ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2024 క్రీడాకారుల సెలక్షన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు,జిల్లా ఎస్పీ గరుడ్ సమిత్ సునీల్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రకాశం జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్ 11 అండర్ 13 అండర్ 15 అండర్ 17 అండర్ 19 బాల బాలికల సెలక్షన్ టోర్నమెంట్ పోటీలను అతిథులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్లతో పాటు జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ చైర్మన్ అద్దంకి మురళీకృష్ణ అతిథులను జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే మినీ స్టేడియాన్ని నిర్మించడం జరిగిందని అన్నారు. మళ్లీ గతంలో లాగా క్రీడా క్రీడలకు ప్రోత్సాహం అందజేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఒంగోలులో కూడా లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ లాగా ప్రభుత్వ అకాడమీ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని దామచర్ల జనార్దన్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు ,హిల్ సిటీ ఎండి పత్తిపాటి ప్రసాద్, ప్రెసిడెంట్ విజయ్ కృష్ణ, ట్రెజరర్ అశోక్‌రెడ్డి, సెక్రటరీ ఎం రఘు ,చీఫ్ రెఫరీ డాక్టర్ కె రమేష్ తోపాటు క్రీడాకారుల వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సును ఢీకొన్న మోటార్ సైకిల్

## - ముగ్గురికి తీవ్ర గాయాలు - ఒకరికి స్వల్ప గాయాలు

(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, జులై 13)

ఒంగోలు- కర్నూల్ రహదారిలోని సంతనూతలపాడు సమీపంలోని ఎర్రగుడిపాడు జంక్షన్ వద్ద శనివారం సాయంత్రం ఆర్టీసీ బస్సును మోటార్ సైక్లిస్ట్ ఢీ కొట్టడంతో ముగ్గురికి తీవ్రంగాను, ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. శ్రీశైలం నుంచి నలుగురు యువకులు ఒకే వాహనం పై ఒంగోలు వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. వీరు సంతనూతలపాడు సమీపంలోని మెయిన్ రోడ్ జంక్షన్ సమీపాన ఈ ప్రమాదం సంభవించింది. ఒంగోలు నుంచి పొదిలి వైపును వెళుతున్న ఆర్టీసీ బస్సును ఈ మోటార్ సైకిల్ లిస్టు ఢీ కొట్టాడు. యర్రగొండపాలెం మాచర్ల ఒంగోలు తదితర గ్రామాలకు చెందిన ఈ నలుగురు యువకులు మోటార్ సైకిల్‌పై శ్రీశైలం నుంచి ఒంగోలు వెళ్తూ ఈ బస్సును ఢీకొట్టారు. నలుగురు యువకులు ఒకే మోటార్ సైకిల్ పై వస్తు ప్రమాదంలో గాయపడ్డారు. గాయపడిన వెంకీ,ఆదిత్య, కౌశిక్, ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మరొక వ్యక్తి కిట్టు స్వల్ప గాయాలకు లోనయ్యాడు. గాయపడిన వీరిని 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. పోలీసులు ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# కంభం సర్కిల్‌కి ఉన్నతాధికారుల ప్రశంసలు

(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జులై 13)

తక్కువ వ్యవధిలో 7 కేసులను సేదించిన కంభం సర్కిల్ బెస్తవారిపేట పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు. మండలంలో వరుస చోరీలకు పోలీసులు చెక్ పెట్టారు. ఈ మధ్యకాలంలో బేస్తవారిపేట ఒంగోలు రోడ్డులో గల రైతు భరోసా కేంద్రంలో చోరీ, రైతులకు సంబంధించిన బోర్ల కేబుల్, శంకర్‌రెడ్డి కాలేజీ కి సంబంధించిన ఫినిషింగ్ వైర్, బోర్ రాగి వైర్ రూ.1.20 లక్షల విలువ చేసే టీవీ, పూసలపాడు బస్టాండ్ సమీపంలో వెలుగొండ నిర్వాసితుల కొరకై నిర్మిస్తున్న ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఇనుప గేట్లు, పైపులు, 12 ఎంఎం ఒక టన్ను స్లాబ్ రాడ్లు దొంగిలించిన ముద్దాయిలను కంభం సిఐ, బేస్తవారిపేట ఎస్ఐ నరసింహారావులు అదుపులోకి తీసుకున్నారు. అనతి కాలంలో 7 కేసులలో పురోగతి చేధించి, ముగ్గురు ముద్దాయిలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.2.90 లక్షల విలువగల వస్తువులను రికవరీ చేశారు. వరుస చోరీలకు పాల్పడుతున్న వారిని మార్కాపురం డిఎస్పీ ఆదేశాలతో కంభం సీఐ ఆధ్వర్యంలో బేస్తవారిపేట ఎస్ఐ తన సిబ్బందితో కలిసి చాకచక్యంగా కేసులు చేదించినందుకు ఉన్నతాధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com